# పత్రికా ప్రకటన

2019-20 సం కి గాను .తెలంగాణ రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణత కొరకు తీసుకోవలసిన చర్యలు మరియు అధిక దిగుబడులకై రైతులు పాటించవలసిన మెళకువలు మరియు ఆయిల్ పామ్ కంపనీల సమస్యల గురించి చర్చించుటకై ఉధ్యాన శాఖ ఆధ్వర్యంలో, 16.08.2019 నాడు ఒక సమావేశము ఏర్పాటు చేయటం జరిగింది. ఈ సమావేశమునకు, ఆయిల్ ఫెడ్ ఛైర్మన్ శ్రీ. కంచర్ల రామ కృష్ణ రెడ్డి గారు, ఆయిల్ ఫెడ్ మెనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి.నిర్మల IAS, ఉధ్యాన శాఖ సంచాలకులు శ్రీ. ఎల్.వెంకట్రామ్ రెడ్డి గారు, ఉధ్యాన శాఖ అధికారులు, ఆయిల్ పామ్ కంపెనీ ప్రతినిధులు మరియు రైతులు పాల్గొనటం జరిగింది.

ఈ సమావేశంలో ఉధ్యాన శాఖ సంచాలకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం పామ్ ఆయిల్ సాగుకు అత్యంత అనుకూల రాష్ట్రం అని చెప్తూ, **ప్రభుత్వం** పామ్ ఆయిల్ సాగు పెంచుటకై **తీసుకున్న ఎన్నో చర్యల మూలంగా, క్రూడ్ పామ్ ఆయిల్ రికవెరీలో తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో ఉన్నదని తెలిపారు.**

తెలంగాణ రాష్ట్రం లో ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించుటకై ,18 జిల్లాలోని , 206 మండలాలోని 2.78 లక్షల హెక్టార్లను ను సాగుకు అనువుగా గుర్తించడం జరిగిందని చెప్పారు, రైతులు దిగుబడి పెంచుటకొరకు మరియు మంచి ధర లభించుటకొరకు అన్ని చర్యలు తీసుకోవాలని, గెలలు కోయటంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని తెలపటం జరిగింది.

ప్రభుత్వం రూపొందించిన చట్టం ప్రకారం, కంపనీలు ఎవరికి నిర్దేశించిన మండలాలలో వారే గెలల విక్రయం జరపాలని మరియు ప్రభుత్వం నిర్దేశించిన ధరలకు రైతులనుండి గెలల విక్రయం జరపాలని సూచించటం జరిగింది. లేనిచో చట్టపరమైన చర్యలు తీసుకోవటం జరుగుతుందని . హెచ్చరించటం జరిగింది.

తెలంగాణ ఆయిల్ ఫెడ్ వారికి నిర్దేశించిన మండలాలలో గోద్రేజ్ కంపెనీ వారు మరియు గోద్రేజ్ కంపెనీకి నిర్దేశించిన మండలాలలో తెలంగాణ ఆయిల్ ఫెడ్ కానీ గెలల విక్రయం జరపరాదని సూచించటం జరిగింది.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 6 సంవత్సరాలు గడుస్తున్నందున, గోద్రేజ్ కంపెనీ వారు తక్షణం కర్మాగారం స్థాపించటానికి కావలసిన నిర్దిష్ట కార్యాచరణ ప్రణాళిక, ఒక 15 రోజులలో ఉధ్యాన శాఖ సంచాలకులకు సమర్పించవలసిందిగా ఆదేశించటమైనది . లేనిచో ఆ కంపనికి నిర్దేశించబడిన మండలాలను వేరొక కంపనీకి బదలాయింపు చేయటం జరుగుతుందని తెలియచేయటం జరిగింది .